కరువుపై ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న కేంద్ర కరువు బృందం

విని వెళ్లారంతే..!

- ◆ చూడ్డానికి ఏమీ లేక ముఖాముఖితోనే సరి
- ◆ సమస్యలపై రైతుల ఏకరువు
- ◆ ముగిసిన కేంద్ర కరువు బృందం పర్యటన

కరువు బృందం ఎదుట సమస్యలను ఏకరవు పెడుతుతన్న పెద్ద కౌకుంట్ల గ్రామ రైతులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

రబీ సీజన్ ముగిసి.. కాలం కూడా మారింది. ఎండాకాలంపోయి వానాకాలం వచ్చింది. అదృష్టం కొద్ది ఈసారి వర్షాలు బాగా పడ్డాయి. ఇటువంటి సమయంలో కరువును చూడటానికి కేంద్ర కరువు బృందం ఉమ్మడి అనంతపురం జిల్లాకు విచ్చేసింది. జిల్లా అంతటా విస్తారంగా వర్షాలు పడ్డాక వచ్చిన కరువు బృందానికి కరువును చూసేందుకే ఏమీ లేక... గ్రామాల్లో పర్యటించి రైతులతో కలిసి ముచ్చటించి పర్యటన మమ అనిపించి వెళ్లారు. రైతులు ఎప్పటిలాగానే కేంద్ర కరువు బృందం అనగానే... ఆదుకుంటుందని తమ సమస్యలన్నింటినీ ఏకరువు పెట్టారు... విన్న అధికారులు ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందజేస్తామని ఓదార్పు మాటలు చెప్పేసి వెళ్లారు.

ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకోలు

'రబీలో వర్షాభావం వేసిన పంట చేతికందలేదు... పశు గ్రాసం కొరత కూడా ఏర్పడి మూగజీవాలకు ఇబ్బందులు తప్పలేదు.' అని రైతులు కేంద్ర కరువు బృందం ఎదుట సమస్యలను విన్నవించారు. క్షేత్ర స్థాయిలో ఇప్పుడు పంట పొలాలను పరిశీలించేందుకు వీల్లేకపోవడంతో కేంద్ర కరువు బృందం గురువారం రెండో రోజు క్షేత్ర స్థాయి పర్యటన సాగింది. అనంతపురం జిల్లాలో ఉరవకొండ, కణేకల్ మండలాల్లో ఈ బృందం పర్యటించింది. అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ రితేష్ చౌహాన్ నేతృత్వంలో ఆయిల్ సీడ్స్ డైరెక్టర్ పొన్నుస్వామితో పాటు జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పాల్గొన్నారు. ఉరవకొండ మండలం పెద్దకౌకుంట్లలో పర్యటించినప్పుడు రైతులు రబీ సీజన్‌లో పడ్డ ఇబ్బందులను వివరించారు. ఒక ఎకరా పొలంలో రూ.28 వేలు ఖర్చు పెట్టి పప్పుశనగ సాగుచేస్తే వర్షాభావం మొత్తం దిగుబడి రాలేదని రామాంజినేయులు అనే రైతులు వివరించాడు. అనంతరం పాడి రైతు కృష్ణారెడ్డి మాట్లాడుతూ పశు గ్రాసం దాణా కూడా లేక పాడి పశువుల పోషణ భారంగా మారిందన్నారు. టిఎంఆర్, సైలేజ్ పశు గ్రాసాన్ని సబ్సిడీతో అందివ్వాలని కోరారు. రైతులతో సమావేశం అనంతరం నింబగళ్లు వద్దనున్న సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పరిశీలించారు. నీటి చుక్కలేక ఖాళీగానున్న ట్యాంకులను కరువు బృందం పరిశీలించింది. అనంతరం కణేకల్ మండలం సొల్లాపురం గ్రామంలో కరువు బృందం పర్యటించింది. అక్కడా రైతులతో ముచ్చటించారు. రైతు వెంకటరెడ్డి మాట్లాడుతూ నవంబరు, డిశెంబరులో చినుకు జాడలేక వేసిన పప్పుశనగ పంట మొత్తం పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో అందరు రైతులు ఇదే రకంగా నష్టపోయారన్నారు. మల్లికార్జునరెడ్డి అనే పాడి రైతు మాట్లాడుతూ పశుగ్రాసం లేక ఉన్న ఐదు పశువులను అమ్మేసినట్టు తెలిపాడు. ప్రభుత్వమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కరువు బృందం ప్రతినిధులు మాట్లాడుతూ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి సాయం అందేందుకు ప్రతిపాదనలు పంపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులరెడ్డి, కళ్యాణదుర్గం ఆర్డీవో రాణి సుస్మిత, వ్యవసాయ శాఖ జెడిఎ ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్థక శాఖ జెడిఎ సుబ్రమణ్యం, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, డిడబ్ల్యుఎంఎ పీడీ వేణుగోపాల్‌రెడ్డి, ఉద్యానవన శాఖ డిడి రఘునాథరెడ్డి, ఎపిఎంఐపి పీడీ ఫిరోజ్ ఖాన్‌తో పాటు ఆయా గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

ఎకరాకు రూ.28వేల నష్టం

తన భూమిలో 1.05 ఎకరాల విస్తీర్ణంలో పప్పుశనగ పంటను గత రబీలో సాగు చేశాను. పంట కోసం ఎకరానికి రూ.28వేల ఖర్చు అయ్యింది. తేమ లేని కారణంగా పంట చేతికందకుండా పోయింది. పెట్టుబడులు కూడా చేతికందలేదు. ప్రభుత్వాలు స్పందించి సాయం అందించాలి.

బి.రామాంజినేయులు, రైతు, పెద్దకౌంకుట్ల గ్రామం.

పాడిరైతులను ఆదుకోండి

కరువు కాలంలో పాల ఉత్పత్తిని నిర్వహించడానికి తక్కువ ధరకు దాణా, టిఎంఆర్, సైలేజ్ గడ్డిని సరఫరా చేయాలి. పశువుల దాణా వినియోగానికి మేలు చేసే టిఎంఆర్ దాణాను ఇవ్వాలి. పాడి రైతులందరూ దాణా కోసం వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వమే తక్కువ ధరకు వీటిని అందిస్తే ఉపయోగంగా ఉటుంది.

కృష్ణారెడ్డి, పాడి రైతు.

'ఉపాధి'ని పెంచాలి

ఉపాధిహామీ కింద 100 రోజులు పని పూర్తి చేశాను. మరో 50-60 రోజులు పనులు పెంచాలి. ఉపాధి బిల్లులు కూడా సకాలంలో చెల్లించాలి. వ్యవసాయం చేసుకునే తమకు వర్షాభావంతో పంటలు పూర్తిగా నష్టపోయాం. ఇలాంటి సమయంలో ఉపాధి పనులే తమకు అండగా నిలిచాయి. వాటి పనిరోజులను మరింత పెంచి ఆదుకోవాలి.

హెచ్.వన్నూరు స్వామి, వ్యవసాయ కూలీ, రైతు.

ది గుబడి తగ్గింది

ఉరవకొండ మండలంలో ప్రధాన పంట పప్పుశనగ. ఈశాన్య రుతుపవనాల వైఫల్యం కారణంగా ప్రధానంగా నీటిపారుదల అవసరమైన సమయాల్లో తేమ లేకపోవడం వల్ల ప్రతికూలంగా ప్రభావితమైంది. దీని కారణంగా దిగుబడి తగ్గి రైతులకు నష్టం వాటిల్లింది.

పంట జి.సుభకర్, వ్యవసాయ అధికారి, ఉరవకొండ.

బీసీ స్టడీ సర్కిల్‌లో

ఉచిత డీఎస్సీ కోచింగ్

- ◆ ఎన్టీఆర్ విదేశీ విద్య పథకం కొనసాగింపు
- ◆ త్వరలో బిసి కమిషన్ ఏర్పాటుకు చర్యలు
- ◆ వారంలో ఒక్కరోజైనా చేనేత వస్త్రాలు ధరించాలి
- ◆ రాష్ట్ర బిసి,ఇడబ్ల్యుఎస్, చేనేత జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

బాధ్యతలు స్వీకరించి డీఎస్సీ కోచింగ్‌పై తొలి సంతకం చేస్తున్న మంత్రి సవితమ్మ

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బీసీ స్టడీ సర్కిళ్లలో వెనుకబడిన తరగతుల విద్యార్థులు, నిరుద్యోగులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ అందిస్తామని రాష్ట్ర బిసి,ఇడబ్ల్యుఎస్, చేనేత జౌళిశాఖల మంత్రి ఎస్.సవితమ్మ తెలిపారు. గురువారం నాడు రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనంలో ఆమె మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బీసీ స్టడీ సర్కిళ్లలో ఉచిత డీఎస్సీ కోచింగ్, ఎన్టీఆర్ విదేశీ విద్య పథకం కొనసాగింపు పథకాలపై మొదటి, ద్వితీయ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె పాత్రికేయులతో ముచ్చటించారు. 2014-19లో 2173 మందికి విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించిన ఎన్టీఆర్ విదేశీ విద్య పథకాన్ని కొనసాగిస్తామన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం త్వరలోనే బీసీ కమిషన్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. 2014-19లో ఉమ్మడి 13 జిల్లాలకు మంజూరు చేసిన బీసీ భవన్‌ల నిర్మాణాలను సైతం పూర్తి చేస్తామన్నారు. ఈ ప్రభుత్వంలో చేనేత కళాకారులు, హస్త కళాకారులకు తగిన సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వారానికి ఒక్కసారైనా సచివాలయ ఉద్యోగులు, రాష్ట్ర ప్రజలు చేనేత వస్త్రాలు ధరించాలని విజ్ఞప్తి చేశారు. బీసీ కులానికి చెందిన మహిళకు మంత్రిగా అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కతజ్ఞతలు తెలిపారు. దేశానికి బీసీ నాయకుడు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో తనకు బీసీ సంక్షేమ శాఖకు మంత్రిగా పని చేసే అవకాశం రావడం అదష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు. బాధ్యతల స్వీకరణ అనంతరం మంత్రి ముఖ్య కార్యదర్శి సునీతతో కలిసి మూడవ బ్లాకులోని లేపాక్షి ఎంపోరియంను సందర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమం, ఇడబ్ల్యుఎస్ సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంత రాము, చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత, ఆశాఖ కమిషనర్ ఎంఎం.నాయక్, బీసీ కార్పొరేషన్ ఎమ్‌డి.జిసి.కిషోర్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ అర్హతతో ఉద్యోగాలు

22న అనంత ప్రభుత్వ ఐటిఐలో జాబ్‌మేళా

అనంతపురం కలెక్టరేట్ : ఇంటర్మీడియట్ విద్యార్హతతో ఉద్యోగాల కల్పన కోసం ఈ నెల 22వ తేదీన అనంతపురం ఐటిఐ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు అనంతపురం జిల్లా వత్తి విద్య, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు, హెచ్‌ఎల్సీ, టెక్ బిఇఇ సంయుక్త ఆధ్వర్యాన నిర్వహించే జాబ్‌మేళాలకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో 2022-23, 2023-24 విద్యా సంవత్సరాల్లో 75శాతం మార్కులతో ఇంటర్ పూర్తి చేసిన, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అన్ని గ్రూపుల విద్యార్థులు ఇందుకు అర్హులు. 22న అనంతపురం ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఉదయం 8 గంటల నుంచి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కానుంది. ఎంపిక ప్రక్రియలో భాగంగా తొలుత క్యాట్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, చివరిగా ఇంగ్లీష్‌పై పరీక్ష నిర్వహిస్తారు. ఈ మూడింటిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఏడాది శిక్షణ ఇస్తారు. ఈ కాలంలో నాలుగవ నెల నుంచి నెలకు రూ.10 వేల చొప్పున స్టైఫండ్ కూడా ఇస్తారు. బైపీసీ, సీఈసీ, హెచ్‌ఎసీ, ఒకేషనల్ కోర్సులు చదివిన వారు అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి డీపీవో విభాగంలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉంది. ఉద్యోగంలో చేరిన విద్యార్థుల చదువు అక్కడితో ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఉద్యోగం చేస్తూనే ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కూడా కల్పించారు. ఇందుకోసం అమిటీ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా బిసిఎ విద్యను అభ్యసించేందుకు అవకాసం కల్పించనున్నారు. ఆసక్తి, అర్హత ఉన్న విద్యార్థులు వారి బయోడేటా, ఎస్ఎస్ఐ, ఇంటర్ మార్కుల జాబితా, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో ఈ నెల 22వ తేదీ శనివారం ఉదయం 8 గంటలకు అనంతపురం ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు రావాలని అధికారి తెలిపారు.

శవాలపై కాసుల వేట..!

- ◆ పోస్టుమార్టంకు రూ.5 వేలు.?
- ◆ సర్టిఫికెట్‌కూ పైసలివ్వాల్సిందే..
- ◆ అనంత సర్వజన ఆసుపత్రిలో దుస్థితి

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

మార్చురీ గది

ప్రమాదాలు, ఆత్మహత్యల ఘటనల్లో ఎవరైనా అర్ధాంతరంగా మతి చెందితే ప్రభుత్వ నిబంధనల మేరకు ఆ మృతదేహానికి పోస్టుమార్టం చేయాల్సి ఉంటుంది. అర్ధాంతరంగా మతి చెందిన వారిని ఎంతో ఆవేదనతో వారి బంధువులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ వద్దకు తీసుకొస్తారు. ఆ కార్యక్రమం పూర్తి చేసి ఎప్పుడెప్పుడు తమకు మతదేహం అప్పగిస్తారా అని బాధితులు మార్చురీ గది బయట వేచి ఉంటారు. ఇదే సమయంలో మరణించిన శవాలపై కూడా కాసులేరుకునే కార్యక్రమం అనంతపురం సర్వజన ఆసుపత్రి వద్ద కన్పిస్తుంది. పోస్టుమార్టం చెయాలంటే రూ.5 వేలు ఇవ్వాల్సిందేనంటూ అక్కడ పని చేసే పోలీసు, వైద్య సిబ్బంది డిమాండ్ చేస్తున్నారంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోస్టుమార్టంకు సంబంధించి మతదేహాన్ని కోసిన అనంతరం కట్టే తెల్లబట్ట వరకూ అన్నింటినీ ప్రభుత్వమే భరించాలి. కానీ పోలీసులు, వైద్యులు మాత్రం డబ్బులివ్వందే పోస్టుమార్టం చేయలేం అంటూ బాధితుల వద్ద బేరం పెడుతున్నట్లు తెలుస్తోంది. డబ్బు ఇవ్వకపోతే పోస్టుమార్టం చేయాల్సిన డాక్టర్ ఈ రోజు డ్యూటీకి రాలేదనే సమాధానాలు చెబుతున్నారు. దీంతో దిక్కుతోచని స్థితిలో మృతుని బంధువులు డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

సర్టిఫికెట్‌కూ రూ.5 వేలు..!

పోస్టుమార్టం అనంతరం మతులకు సంబంధించి ప్రతి లావాదేవీకి డెత్ సర్టిఫికెట్ అవసరం. ఈ సర్టిఫికెట్ వైద్య కళాశాలలోని ఫోరెన్సిక్ విభాగం ఇవ్వాల్సి ఉంటుంది. దీన్ని ఆసరాగా చేసుకుని వైద్యులు, పోలీసులు మతుల సంబంధీకుల నుంచి ముక్కు పిండి మరీ డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల అనంతపురం నగరంలోని ఆదర్శనగర్‌కు చెందిన యువకుడు సోషల్ మీడియాలో పరిచయమైన ప్రేమ విఫలమై ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈసమయంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయాలంటే రూ.5 వేలు ఇవ్వాల్సిందేనంటూ అక్కడున్న వైద్య, పోలీసు సిబ్బంది డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. యువకుని బంధువు ఒకరు మాజీ ఎంపీ తలారి రంగయ్య వద్ద పని చేస్తుండటంతో ఆయనతో ఫోన్ చేయించి ఎలాగోలా పోస్టుమార్టం చేయించారు. తీరా పోస్టుమార్టం సర్టిఫికెట్ దగ్గరకు వచ్చేసరికి పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. అక్కడా డబ్బు డిమాండ్ చేయడంతో నిరుపేద అయిన యువకుడి తండ్రి ఆయోమయంలో పడ్డాడు. రూ.5వేలు ఇచ్చుకోలేని ఆ పేద తండ్రి తన కుమారుడి పేరుతో ఎలాంటి ఇన్సూరెన్స్ పాలసీలు లేవని, తనకు ఆ పోస్టుమార్టం రిపోర్టు వద్దని అక్కడికి వెళ్లడమే మానేశాడు. ఇలాంటి ఘటనలు నిత్యం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద కన్పిస్తూనే ఉంటాయి. ఉన్నతాధికారులు దీనిపై స్పందించి పోస్టుమార్టం వద్ద డబ్బులు డిమాండ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

మెరుగైన సేవలు అందిస్తేనే ప్రజల్లో గౌరవం

ఎస్పీ మాధవరెడ్డి

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

ప్రజలకు మెరుగైన సేవలు అందించినప్పుడే పోలీస్ వ్యవస్థ పట్ల గౌరవం పెరుగుతుందని ఎస్పీ మాధవరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక సాయి ఆరామం అతిథిగృహంలో జిల్లాలోని పోలీస్ అధికారులతో నేరాలు, చట్టాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల మన్ననలను పొందే విధంగా పోలీసుల పనితీరు మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకొంటామన్నారు. నూతన ప్రభుత్వానికి అనుకూలంగా పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. ఎన్నికలు ముగియడంతో తిరిగి యధావిధిగా పోలీస్ వ్యవస్థ కొనసాగుతుందన్నారు. ప్రభుత్వాలకు ఏకపక్షంగా వ్యవహరించిన అధికారులకు సంబంధించి పక్కా ఆధారాలతో ఫిర్యాదులు అందితే విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకొంటామన్నారు. ప్రజలు ఇబ్బందులతో సమస్యలతో పోలీసులను ఆశ్రయిస్తారని వాటిలో నిజానిజాలు విచారించి చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికలలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీసులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అధికారులు, సిఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

కరాటేలో కదిరి విద్యార్థి ప్రతిభ

ప్రతిభా విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

ప్రజాశక్తి - కదిరి టౌన్

అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కదిరికి చెందిన నారాయణ స్కూల్ విద్యార్థి ప్రతిభ కనపర్చాడు. నాలుగు సంవత్సరాల నుంచి మార్షల్ ఆర్ట్స్‌లో నారాయణ స్కూల్ విద్యార్థి రామ్ చరణ్ శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనపర్చాడు. మార్షల్స్ ఆర్ట్స్‌లో మాస్టర్ అక్బర్ అలీ వద్ద శిక్షణ పొందిన రామ్‌చరణ్ బ్లాక్ బెల్ట్ ఎగ్జామినేషన్లో అర్హత సాధించడంతో కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్, ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు కరాటే, బాక్సింగ్ లాంటి యుద్ధ కళలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. వారికి ఇవి మానసిక, శారీరక దృఢత్వంతో పాటు ఆత్మ రక్షణకు ఉపయోగపడతాయన్నారు. అలాగే స్పోర్ట్స్ కోటాలో వచ్చే సర్టిఫికెట్లు కూడా వారి బంగారు భవిష్యత్తుకు ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. శిక్షణ ఇచ్చిన మాస్టర్ అక్బర్ అలీని ఈసందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ రియాజ్ అలీ ఖాన్, వసుంధర, హారిక తదితరులు పాల్గొన్నారు.

నూర్‌బాషా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గొడుగు అమీర్

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండలంలోని నాగులగుబ్బ గ్రామానికి చెందిన గొడుగు అమీర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్‌బాషా దూదేకుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా గొడుగు అమీర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా (దూదేకుల) ముస్లిమ్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఓటూరి రసూల్ ఆధ్వర్యంలో గొడుగు అమీర్‌ను ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు నూర్‌బాషా దూదేకుల ముస్లింల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఈసందర్భంగా గొడుగు అమీర్ తెలిపారు.

దుండగులు పెరికివేసిన వక్కమొక్కను పరిశీలిస్తున్న గుండుమల

విష సంస్కృతిని రూపుమాపాలి

ప్రజాశక్తి మడకశిర

నియోజకవర్గంలో చెట్లను ధ్వంసం చేసే విషసంస్కృతిని రూపుమాపాలని టిడిపి మడకశిర నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి పోలీసులను కోరారు. రొళ్ల మండలం బంద్రేపల్లికి చెందిన కృష్ణప్ప అనే రైతు పొలంలోని వక్కమొక్కలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న గుండుమల తిప్పేస్వామి గురువారం బాధిత రైతు పొలాన్ని పరిశీలించారు. ఇలాంటి విష సంస్కృతి నియోజకవర్గంలో లేకుండా చూడాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసిరెడ్డి, జీకే ఈరన్న, బాలకృష్ణ, భరత్, ఉమాశంకర్, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది తొలగింపుపై విచారణ

ప్రజాశక్తి - పరిగి

గత ఏడాది 2022 జూన్ నెలలో కొడిగినహళ్లి ఏపీఆర్జేసీ కళాశాలలో కుల దూషణపై ప్రశ్నించినందుకుగాను కళాశాలలో పనిచేస్తున్న సవితారాణి, శేఖర్‌తో పాటు మరో ఇద్దరిని తొలగించారు. ఈ సంఘటనపై బాధితులు గతంలో జిల్లా కలెక్టర్, లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఏపీఆర్ఈఐ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ జుబేదుల్లా కళాశాలలో విచారణ చేపట్టారు. బాధితులతో పాటు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావును విచారించి సిబ్బంది తొలగింపునకు గల కారణాలపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు. ఈ విచారణలో కారణాలను లిఖితపూర్వకంగా తీసుకొని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం ఏపీఆర్ఎస్ ఎక్సలెన్స్ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై ఈ విద్యా సంవత్సరంలో బోధనా విధానాలపై ప్రిన్సిపల్ మురళీధర్ బాబుతో చర్చించారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మడకశిర



పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే

మంత్రి సవితను మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సవితను నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎంఎల్ఎస్ పాయింట్ తనిఖీ

ప్రజాశక్తి - గాండ్లపెంట

మండల కేంద్ర సమీపంలోని పోరెడ్డి వారిపల్లి వద్ద ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆర్డీవో గురువారం తనిఖీ చేశారు. కంప్యూటర్ ఆపరేటర్ బియ్యం గోదాముకు అరగంట ఆలస్యంగా రావటంతో ఆర్డీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది పద్ధతులు మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రావణి, సిఎస్‌డిటి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - గాండ్లపెంట

నేను బడికి పోతా అనే కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి విద్యార్థినులు,ఉపాధ్యాయులు గురువారం ర్యాలీ నిర్వహించారు నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ క్రిష్ణానాయక్, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి అంతర్‌జిల్లాల హాకీ పోటీలు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో ఈనెల 27 నుండి 30వతేదీ వరకు 14వ అంతర్ జిల్లాల సీనియర్ పురుషుల హాకీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ హాకీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బంధనాథం సూర్యప్రకాశ్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పోటీలలో 20 జిల్లాల జట్లు పాల్గొంటున్నాయన్నారు. ఈ పోటీలలో పాల్గొని ప్రతిభ కనపర్చిన 40 మంది క్రీడాకారులను ఎంపిక చేసి కోచింగ్ క్యాంపు నిర్వహిస్తామన్నారు. ఈ కోచింగ్ అనంతరం ఎంపికైన ఆంధ్రప్రదేశ్ హాకీ జట్టు నవంబరులో పూణెలో జరిగే జాతీయస్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటుందన్నారు.

ఎన్టీఆర్ సుజల తాగునీటి పథకానికి భూమిపూజ

ప్రజాశక్తి గోరంట్ల

మండలంలోని మల సముద్రం పంచాయతీ జక్కసముద్రం గ్రామంలో ఎన్టీఆర్ సుజల తాగునీటి పథకానికి సర్పంచి సువర్ణ అశ్వర్థ రెడ్డి గురువారం భూమి పూజ చేశారు ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి కమలాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, సంయుక్త వెల్ఫేర్ అసిస్టెంట్ పవన్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ హరిమిత్ర, గంగాధర్ తదితరులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డుపై మురుగునీరు

ప్రజాశక్తి - రొద్దం

మండలంలోని కంబాలపల్లి పంచాయతీ పరిధిలోని, బీదానపల్లిలో రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తోంది. గ్రామంలోని నాగులకట్ట వద్ద ఉన్న ఓ ఇంటియజమాని తన ఇంటినుంచి వచ్చే వృథా నీటిని రోడ్డుపైకి వదులుతున్నాడని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. అయినా సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో నీరు నిలచి దుర్వాసన వెదజల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉచిత వైద్యశిబిరం

గోరంట్ల : పట్టణంలో సిటిసి థియేటర్ సమీపాన గ్రామ అభ్యుదయ మహిళా మండల అధ్యక్షురాలు లాయర్ రమా పావని ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో రోగులకు శ్రీ ఆశ్ర హాస్పిటల్ వైద్యులు హరీష్ డాక్టర్ శరత్ రెడ్డి డాక్టర్ శ్రీనివాసరెడ్డి డాక్టర్ వేణు మాధవరెడ్డి చికిత్సలు అందించారు ఈ వైద్య శిబిరానికి సుమారు 300 మంది దాకా హాజరైనట్లు నిర్వాహకులు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చరణ్ దీప్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ పై సమగ్ర విచారణ చేపట్టాలి : ఎస్ఎఫ్ఐ

నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతున్న నీట్ పరీక్ష పై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా గురువారం హిందూపురం పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతు నీట్ పరీక్ష -2024 ఫలితాలు, నీట్ పరీక్ష నిర్వహణపై విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులు నుండి అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. నీట్ పరీక్ష నిర్వహణ తీరుపై సమగ్ర విచారణ నిర్వహించి విద్యార్థులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 2024 నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యత చేపట్టిన ఎన్టిఏ వ్యవహరించిన తీరుపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు, అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నందున ఎన్టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) పారదర్శకత పరీక్ష నిర్వహణపై ప్రత్యేక దర్యాప్తు సంస్థలతో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని కోరారు. ఇది దేశవ్యాప్తంగా సుమారు 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న అంశమని, నీట్ పరీక్ష నిర్వహణ ఎన్‌టిఎ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వ్యవహరించిన తీరుపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జయచంద్ర, చంద్రశేఖర్, జస్వంత్, పవన్, లిఖిత్, అభి, హుసేన్, మహేష్, విక్రమ్, సురేష్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురంలో శాంతిభద్రతలు కాపాడాలి

సంపత్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలి
రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల డిమాండ్

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురంలో శాంతిభద్రతలను పూర్తిస్థాయిలో పరిరక్షించి, అసాంఘిక కార్యకలాపాల ఆట కట్టించాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాజకీయ పార్టీల ఐక్యవేదిక నాయకులు గురువారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించి పట్టణంలోని పలు సమస్యలపై తీర్మానాలు చేశారు. ఆయా సమస్యలపై జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేయడం జరుగుతుందనినాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతు గత కొంతకాలంగా కొంతమంది వైఖరి కారణంగా హిందూపురం నియోజకవర్గంలో శాంతిభద్రతల సమస్య తలెత్తుతోందన్నారు. అలాంటి వ్యక్తులను అధికారులు ఉపేక్షించకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందూపురం నియోజకవర్గంలో శాంతిభద్రతలు పునరుద్ధరించాలని కోరారు. ఎన్ఎస్‌యుఐ జాతీయ కార్యదర్శి, యువ న్యాయవాది సంపత్ కుమార్‌ను హతమార్చేందుకు సహకరించిన ప్రధాన నిందితులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ పంపాలని కోరారు. అదేవిధంగా సంపత్ కుమార్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందించి అన్ని విధాలా ఆదుకోవాలని అన్నారు. సంపత్ కుమార్ హత్య అనంతరం హిందూపురం నియోజకవర్గ ప్రజలలో భయాందోళనలు నిండుకున్నాయని, ఇలా జరగడం దురదృష్టమని అన్నారు. ఈఘటనలో ఎంతటి వ్యక్తులు ఉన్నా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టం ముందు అంతా సమానమేనని భారత రాజ్యాంగం చెబుతోందని, ఇందుకు అనుగుణంగా చట్టాలపై ప్రజలకు మరింత నమ్మకం ఉండేలా ప్రధాన నిందితుల్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని రాజకీయ ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందించనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజకీయ ఐక్యవేదిక నాయకులు ఆర్‌ఎస్పీ శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు శ్యామ్ కిరణ్, సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద్ కుమార్, బీఎస్పీ నాయకులు శ్రీరాములు, తుముకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్, దళిత సమైక్య జిల్లా అధ్యక్షులు నారాయణ, ఎరుకుల హక్కుల పోరాట సంఘం శంకర్, ఎంఐఎం మున్నా, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు నాగన్న, ప్రజా సంఘాల నాయకులు కమల్‌బాషా, గోపాల్, హనుమంతు, నాగరాజు, తిమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల నాయకులు

అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-హిందూపురం

అంగన్వాడీ కేంద్రాల బలోపేతం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఒ రెడ్డి రమణమ్మ సూచించారు. హిందూపురం పట్టణ పరిధిలోని కొల్లకుంట-2 అంగన్వాడీ కేంద్రంలో గురువారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతు అంగన్వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరాలు పైబడిన చిన్నారులను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించేందుకు ప్రభుత్వం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని చెప్పారు. అదే విధంగా మూడు సంవత్సరాల పైబడిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించే బాధ్యత తల్లి దండ్రులపై ఉందని చెప్పారు. అనంతరం అంగన్‌వాడీ ముద్దు - కాన్వెంట్ వద్దు, అంగన్‌వాడీ విద్య - ఆటపాటల విద్య అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు శాంతి, అనిత, బ్లాక్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వరుణ్‌తో పాటు పట్టణంలోని పలు కేంద్రాలకు చెందిన అంగన్వాడీలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లులు, ఐదు సంవత్సరాలు లోపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ డేలో చిన్నారులు, అంగన్వాడీలు, ఐసిడిఎస్ అధికారులు

రోడ్డు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

గుంతల రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి - మడకశిర

పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఉన్న గుంతలు పడ్డ రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. గత ప్రభుత్వం రోడ్డు మరమ్మతులు చేయకుండా అలాగే వదిలేసింది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాహన దారులకు ఎటువంటి అవాంతరాలు ఇబ్బందులు లేకుండా ప్రజలకు రవాణా సౌకర్యం బాగుండాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చొరవతో గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులు చేస్తున్నారు. ఇటీవల ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి టిడిపి నాయకులతో కలిసి పట్టణంలో పర్యటించారు. అంబేద్కర్ కూడలిలో ఐదు సంవత్సరాలుగా గుంతలు పడ్డ రహదారిని మున్సిపల్ అధికారులు పట్టించుకోకుండా అదే విధంగా వదిలిపెట్టడంతో ఈ మార్గాన వెళ్లే వాహనదారులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్న విషయాన్ని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు మరమ్మతుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో అధికారులు గురువారం రోడ్డు మరమ్మతుకు చర్యలు తీసుకున్నారు.

ఉచిత గుండె వైద్యశిబిరం

ప్రజాశక్తి - నల్లచెరువు

మండలకేంద్రంలో గురువారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో దాదాపుగా 200మందికిగుండె వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 11మందికి ఆంజియోగ్రాం అవసరం అని గుర్తించినట్లు వైద్యులు తెలిపారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జిల్లా యోగా అసోషియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్వరరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. శుక్రవారం 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కొత్తపేట వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. యోగ సాధకులకు ఉదయం 6గంటల నుండి 7-30గం టల వరకు యోగా కార్యక్రమం ఉంటుందని ఆసక్తి గల వారు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

పుట్టపర్తి క్రైమ్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి జన్మదిన వేడుకలను తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. గురువారం హనుమాన్ సర్కిల్‌లో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ వైసీపీ పాలనలో చంద్రబాబును దుర్మార్గంగా అరెస్టు చేసినప్పుడు నిరసన తెలుపుతూ భువనేశ్వరి రాష్ట్రమంతా తిరిగారన్నారు. చంద్రబాబుకు జరిగిన అన్యాయంపై ఊరూరా తిరిగి ప్రజల్లో చైతన్యం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రామాంజనేయులు, బేకరీ నాయుడు, భీమినేని కిష్టప్ప, చెన్నప్ప, వడ్డే తిరుపాల్, రంగనాథ్, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను పట్టణంలోని రహదారులు విశ్రాంతిభవనంలో టిడిపి నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ మనోహర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తర్, మాజీ మండల అధ్యక్షులు కృష్ణమూర్తి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓబులేసు, మాజీ సర్పంచి మాధవరాజు, కౌన్సిలర్ ఉమాశంకర్, బేగార్లపల్లి రవికుమార్, ఐటీడీపీ తాలూకా అధ్యక్షులు కాంతరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెవెన్యూ దినోత్సవం

నంబులపూలకుంట : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద రెవిన్యూ దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు మాట్లాడుతూ అప్పటి రెవెన్యూ వ్యవస్థ, ఇప్పటి వ్యవస్థకు ఉన్న వ్యత్యాసాలను వివరించారు. కాలంమారుతున్న కొద్దీ కొత్త కొత్త టెక్నాలజీతో రెవెన్యూ సేవలు ప్రజలకు సులభతరంగా అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేంద్ర కుమార్, డిటి రవి నాయక్, రిటైర్డ్ విఆర్ఓ ఓబుల్ రెడ్డి, విఆర్ఓ క్రిష్టప్ప, నరసింహులు, రఘు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ :మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయ ఆవరణంలో రైతులతో కలిసి రెవిన్యూ దినోత్సవాన్ని రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అర్ఎస్‌డిటి గంగన్న, సిఎస్‌డిటి మునిస్వామి, ఎస్ఎ రాఘవరెడ్డి, జెఎ సాయి గీత, ఎఎస్ఓ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు

నల్లచెరువు : రెవెన్యూ దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్ ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవికుమార్ రెవెన్యూ సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ క్రాంతి, సర్వే డీటీ రమణబాబు, ఆర్ఐ అశోక్ కుమార్, వీర్వోలు, సర్వేయర్లు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : రెవెన్యూ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తహశీల్దార్ వెంకటేష్ తెలిపారు. గురువారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు గౌరీ శంకర్, విశ్రాంత తహశీల్దార్ రంగప్ప, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : స్థానిక ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవాన్ని రెవెన్యూ ఉద్యోగులు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్డీవో ఎం. వెంకట శివరామిరెడ్డి రెవెన్యూ సేవల గురించి వివరించారు. అనంతరం రిటైర్డ్ తహశీల్దార్ వెంకటేశులును రెవెన్యూ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం సిబ్బంది, ఆయా మండలాల తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐకు ఎస్పీ అభినందన

లేపాక్షి : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘాతో ప్రశాంత వాతావరణం సృష్టించిన లేపాక్షి ఎస్ఐ గోపీని ఎస్పీ మాధవరెడ్డి అభినందించారు. ఈసందర్భంగా ఎస్పీ ఎస్ఐను ప్రత్యేకంగా అభినందించి ఉత్తమ అవార్డును అందజేశారు.

చిలమత్తూరు పంచాయతీకి రూ.13.7 లక్షల ఆదాయం

చిలమత్తూరు : మండలంలోని చిలమత్తూరు మేజర్ పంచాయతీలో గురువారం పలువాటికి నిర్వహించిన వేలం పాటల ద్వారా రూ. 13.7 లక్షల ఆదాయం సమకూరింది. వారపుసంత, పంచాయతీ షాపింగ్ కాంపెక్స్ రూములకు గురువారం వేలంపాట నిర్వహించారు.ఈ మేరకు వారపుసంత రూ.2.37 లక్షలకు, షాపింగ్ కాంప్లెక్స్ మొత్తం గదులు రూ.10.70 లక్షలకు పాడారు. దీంతో పంచాయితీకి మొత్తంగా 13.7 లక్షలు ఆదాయం వచ్చినట్టు కార్యదర్శి రామ్లానాయక్ తెలిపారు. బస్టాండ్, జంతువధశాల వేలం పాట వాయిదా పడినట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

పాత ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఒపి నిర్వహణ

ధర్మవరం టౌన్ : పట్టణంలోని పాత ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోనే ఇకనుంచి ఒపిలను నిర్వహిస్తామని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా పోతుకుంట పోలీస్ స్టేషన్ వద్ద ఆసుపత్రిని ప్రారంభించడం జరిగిందని, అప్పట్లో అక్కడే ఒపిని చూడటం జరుగుతుండేదని అన్నారు. అయితే రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు ఒపి నిర్వహించడానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిగిలిన వైద్య విభాగాల పనులను నూతన ప్రభుత్వ ఆసుపత్రిలోనే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున పట్టణ, గ్రామీణ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని చెప్పారు. సూపరింటెండెంట్ నిర్ణయం పట్ల రోగులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఇనుప విద్యుత్‌స్తంభం తొలగింపు

ధర్మవరం టౌన్ : సార్వత్రిక ఎన్నికలలో భాగంగా కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ పట్టణంలోని పీఆర్టీ వీధికి ప్రచారానికి వచ్చినప్పుడు స్థానికులు అక్కడున్న ఇనుప విద్యుత్‌స్తంభం ప్రమాదకరంగా ఉందని ఫిర్యాదుచేశారు. వారి సమస్యను దృష్టిలో పెట్టుకున్న సత్యకుమార్ యాదవ్ ఎమ్మెల్యే, మంత్రి అయిన తరువాత ఇనుపస్తంభం తొలగింపునకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో విద్యుత్ శాఖ సిబ్బంది ఆ స్తంబాన్ని తొలగించి దాని స్థానంలో కొత్తస్తంభాన్ని ఏర్పాటుచేశారు.

మంత్రిని కలిసిన నాయకులు

పరిగి : మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పెనుకొండ ఎమ్మె సవితను పరిగి మండలానికి చెందిన టిడిపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రి సవితను కలిసిన నాయకులు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సూర్యనారాయణ, మాజీ సర్పంచి నారాయణరెడ్డి, సోమప్ప పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి కృషి : టిడిపి

ముదిగుబ్బ : మంత్రి సత్య కుమార్, ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో ముదిగుబ్బ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముదిగుబ్బ మండలం లోని ప్రధాన సమస్యలైన 30 పడకల ఆసుపత్రి, మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, హిందూ శ్మశాన వాటిక, ముస్లింల కబరస్తాన్, ఈద్గా సమస్యలు, శాశ్వత తాగునీటి పరిష్కారం, దెబ్బతిన్న రహదారులు, కల్వర్టుల పునర్నిర్మాణం లాంటి సమస్యలను మండల నాయకులు పరిటాల శ్రీరామ్ సమక్షంలో సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోపాల్ రెడ్డి, కనుమ చంద్ర, చిరిగారి పల్లి రవి, అమీర్ భాషా, బాలచంద్ర, కేతన ఆంజనేయులు, రవితేజ, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కదిరి అభివృద్ధి దిశగా 'కందికుంట' అడుగులు

- ◆ నియోజకవర్గంలో హామీల అమలుకు శ్రీకారం
- ◆ ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనూ సేవాకార్యక్రమాలు
- ◆ వచ్చే ఐదేళ్లలో ప్రగతి పథంలో కదిరిని మార్చేలా ప్రణాళికలు

శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట(ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి-కదిరి టౌన్

కదిరి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలో గుర్తింపు ఉన్న నేత కందికుంట వెంకటప్రసాద్. అటు రాజకీయంగా ఇటు సేవా కార్యక్రమాలతో ఆయన నిత్యం ప్రజల మధ్య ఉంటున్నారు. అలాంటి వ్యక్తి ప్రస్తుతం కదిరి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రజలకు సేవ చేయాలన్న తపన ఉన్న వ్యక్తికి అధికారం అండగా నిలవడంతో రానున్న ఐదేళ్లలో కదిరి నియోజవకర్గం రూపరేఖల్ని మారుస్తారంటూ ఆయన అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన 15న రోజుల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం ఆయన ముందుకు సాగుతుండడం పట్ల ప్రజల నుంచి హర్షం వ్యక్తం అవుతోంది.

2004లో కందికుంట వెంకటప్రసాద్ కదిరి నియోజకవర్గంలో అడుగుపెట్టారు. ఆ సమయంలో ఈ ప్రాంతంలో ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. అలాంటి సమయంలో కందికుంట వెంకటప్రసాద్ తన తల్లి పేరుమీద నారాయణమ్మ ట్రస్ట్ ఏర్పాటు చేసి నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో గ్రామాల్లో సొంత నిధులతో బోరు బావులు తవ్వించి ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేసారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యా శిఖరాన్ని చేరుకునేందుకు ఉచితంగా శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. నియోజకవర్గంలోనే కాకుండా ఏప్రాంతం వారైనా అనారోగ్యంతో బాధపడుతున్నారని విషయాన్ని ఆయన దష్టికి తీసుకెళ్తే ఆపదలో ఉన్నవారికి తానున్నని భరోసా కల్పించి ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తుంటారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా ఆయన సొంత నిధులతో ప్రజలకు సేవాలు అందించారు. కరోనా కష్ట కాలంలో ప్రజలకు తనవంతు సేవలు అందించారు. బెంగళూరు నుంచి మాస్కులు, నిత్యావసర వస్తువులు తెప్పించి నియోజకవర్గం వ్యాప్తంగా పంపిణీ చేశారు. ప్రభుత్వ వైద్యశాలలకు సరిపడా మాస్కులు, పిపిఇ కిట్లు అందించారు. కదిరి నియోజకవర్గానికి రాజకీయంగా చాలా మంది నాయకులు వస్తూపోతుంటారు. కానీ కందికుంట మాత్రం మూడు దశాబ్దాలుగా కదిరి ప్రజలతో తన ప్రయాణాన్ని సాగిస్తున్నారు. నియోజకవర్గంలో బడి,గుడి కట్టాలంటే కందికుంట సాయం అందిస్తారు. కదిరి పట్టణంలో అర్ధాంతంగా ఆగిపోయిన షాదీమహల్‌ను కందికుంట సొంత నిధులతో నిర్మించి అందుబాటులోకి తెచ్చారు.

అభివృద్ధి సంకల్పానికి.. ధికారం తోడుగా..!

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కందికుంట వెంకటప్రసాద్ తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అభివృద్ధి చేయాలన్న తన తపనకు అధికారం అండగా రావడంతో నియోజకవర్గం అభివృద్ధిపై మరింత దృష్టి సారించారు.

కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి భగతీర్థం అభివద్ధి, కదిరి రాయచోటి ప్రధాన రహదారి, తలుపుల, గాండ్లపెంట మండలాలకు హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా నీరు, స్థానికంగా యువతకు ఉపాధి అందించాలన్న ప్రధాన హామీలను నెరవేర్చే దిశగా ముందస్తు ప్రణాళికతో ఆయన ముందుకు సాగుతున్నారు. పాడిపరిశ్రమ, రైతాంగానికి అండగా ఉండడం, కూరగాయలు పండిస్తున్న రైతాంగానికి తనకల్లు మండలంలో టమోటా ప్రాసెస్ కేంద్రం ఏర్పాటు, ధాన్యానికి గిట్టుబాటు ధర వచ్చే వరకు రైతుల కోసం గిడ్డంగి సౌకర్యం, నిరుద్యోగుల కోసం స్కిల్ డెవలెప్‌మెంట్ శిక్షణ కేంద్రం ఏర్పాటు తదితర వాటిని అమలు చేసి ప్రజలకు మేలు చేసే దిశగా కందికుంట ఉన్నారని ఆయన అభిమానులు చెబుతున్నారు.

హామీల అమలకు శ్రీకారం

ఎన్నికల్లో కందికుంట ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే హామీల అమలుపై దృష్టి సారించారు. అందులో భాగంగా కదిరి పట్టణంలో బలిజల చిరకాల స్వప్నంగా ఉన్న శ్రీకష్ణ దేవరాయలు విగ్రహం ఏర్పాటుకు ఇటీవల భూమిపూజ చేశారు. వీటితో పాటు ఇతర హామీల అమలుపైనా ఆయన ఒక ప్రణాళికతో ముందుకెళ్తున్నారు.